

మెదడుకు మేత.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** అమెరికాలోని ఏ నగరంలో 19 అడుగుల ఎత్తయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం.. 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని ప్రతిష్ఠించారు? విగ్రహ శిల్పి ఎవరు?

**2** భారత ప్రజాస్వామ్య మనుగడకు కీలకమైన ఎన్నికల సంఘానికి ప్రధాన కమిషనర్‌గా పనిచేసి, ఆ తర్వాత కేంద్ర క్రీడాశాఖ మంత్రిగా సేవలందించి.. ఇటీవల మరణించిన ఐఏఎస్ అధికారి ఎవరు?

**3** ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో టెస్టులు ఆడే అన్ని జట్ల చేతిలో ఓటమి పాలైన తొలిజట్టుగా చెత్త రికార్డు మూటగట్టుకున్న అగ్రశ్రేణి క్రికెట్ టీమ్?

**4** ప్రపంచ ఆకలి సూచిక-2023 ప్రకారం.. 125 దేశాల ఆకలి పీడితుల జాబితాలో భారత్ స్థానం ఎంత?

**5** 2015లో ఉరుగ్వే తరఫున విశ్వ సుందరి పోటీల్లో పాల్గొన్న ఓ యువతి 26 ఏండ్ల వయసులో గర్భాశయ క్యాన్సర్‌తో మరణించారు. ఆమె పేరు?

**6** అంగారకుడు-బృహస్పతి గ్రహాల మధ్య గ్రహశకలాల (ఆస్టరాయిడ్లు) సమూహం ఉంటుంది. ఇందులో ఒక ఆస్టరాయిడ్ అధ్యయనానికి అక్టోబర్ 13న అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఒక స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించింది. ఆ ఆస్టరాయిడ్ పేరేంటి?

**7** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జాగ్రఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ నుంచి ఇటీవల భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన గోవాకు చెందిన పండు?

**8** న్యూజిలాండ్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీని ఓడించి ప్రధానమంత్రిగా ఎన్నికైన కన్జర్వేటివ్ నాయకుడు ఎవరు?

**9** అత్యంత సంపన్న దేశాలైన ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లోని కొన్ని నగరాల్లో నల్లుల బాధ ఎక్కువగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ నగరాలు ఏవి?

**10** ఇటీవలే ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు టీ20 ఫార్మాట్‌లో అవకాశం కల్పిస్తూ ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ అసోసియేషన్ తీర్మానం చేసింది. ఆ నిర్ణయం ఎప్పటి నుంచి అమలులోకి రానుంది?





## జవాబులు

1. రాజధాని వాషింగ్టన్ దగ్గర్లో అకోకిక్ టౌన్‌షిప్‌లో, రామ్‌వన్‌జీ సుతార్
2. మనోహర్ సింగ్ గిల్
3. ఇంగ్లండ్ (ఇటీవల అఫ్గానిస్తాన్ చేతిలో ఓడటం ద్వారా)
4. భారత్ ర్యాంకు 111
5. షెరికా డి అర్మాస్
6. సైకి (సైకి మిషన్ పేరుతో అధ్యయనం చేస్తున్నారు)
7. గోవా జీడిమామిడి (ఇది ఆ రాష్ట్ర ఫలం కూడా)
8. క్రిస్టఫర్ లుక్సాన్ (53 ఏండ్లు)
9. లండన్, పారిస్ (రెండు దేశాల రాజధాని నగరాలు)
10. 2028 లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్ నుంచి